## జూలై 23న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### - పి.డి.ఎస్.యు నల్గొండ జిల్లా కమిటీ

**నల్లగొండ, జూలై 21 (క్విక్ టుడే న్యూస్)**



సమస్యలను పరిష్కారం చేయాలని ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన, విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే పవన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలి, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలి, పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంతభవనాలను నిర్మించాలి, గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలి, బెస్ట్ అవైలబుల్ స్కీం, పెండింగ్ బకాయిల ను విడుదల చేయాలి, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి, తథితర డిమాండ్లతో ఈ బంద్ నిర్వహిస్తున్నామని, ఈ బంద్ కు విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి బద్ ను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రజా ప్రభుత్వంలో తీరిన రేషన్ కార్డు కల

### అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం సన్న బియ్యం పంపిణీ శాశ్వతం పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



**తొర్రూరు జూలై 21(క్విక్ టుడే న్యూస్)**

ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల నెరవేరిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశారని,10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందన్నారు. ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిటి నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు తండ రవి, వెన్నెం సోమిరెడ్డి, నాగిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, నల్ల మాస మహేష్, వెంకన్న యాదవ్, ఉపేంద్ర, సురేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలం పుణ్యక్షేత్ర దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

**చెంగిచెర్ల, జూలై21 (క్విక్ టుడే న్యూస్):**



విజ్ఞాన విహార యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నందున భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో సోమవారం ఆమె మాట్లాడుతూ అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ఈ నెల 25న సాయంత్రం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. జూలై 25 శుక్రవారం సాయంత్రం చెంగిచెర్ల నుండి ఉప్పల్ బస్టాండ్, ఉప్పల్ చౌరస్తా, నాగోల్ చౌరస్తా, ఎల్బీనగర్, అరాంఘర్ మీదుగా కానిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం, అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అమ్మవారి దర్శనం, అనంతరం అరుణాచల శివ దర్శనం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ నెల 27 ఆదివారం సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి సోమవారం ఉదయం తిరిగి చేరుకుంటుందని ఆమే పేర్కొన్నారు. ఈ ప్రయాణానికి గాను పెద్దలకు రూ.3900, పిల్లలకు రూ.3300 రవాణా చార్జీ ఉంటుందని ఆమె తెలిపారు. ఆర్టీసీ సంస్థ కల్పిస్తున్న ప్రత్యేక దర్శనసౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఆన్లైన్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ టీజీఎస్ఆర్టీసీ డాట్ ఇన్ వెబ్ సైట్ ద్వారా గాని, చెంగిచెర్ల డిపోలో గాని టికెట్లను బుక్ చేసుకోవచ్చని ఆమె చెప్పారు. 35 మంది గ్రూపుగా ఉన్నట్లయితే మీ ఇంటి వద్దకే బస్ సౌకర్యము కల్పిస్తామని ఆమె తెలిపారు. సంస్థ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని దైవదర్శనం చేసుకుని తరించాలని ఆమె కోరారు. వివరాలకు డిపో మేనేజర్ ఫోన్ 7893088433, అసిస్టెంట్ మేనేజర్ 9063413318 నెంబర్లను సంప్రదించి బుక్ చేసుకోవాలని ఆమె కోరారు.

## ఏదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీ.. వ్యక్తికి గాయాలు







**తొర్రూర్ జూలై 21(క్విక్ టుడే న్యూస్)**

మండల పరిధిలోని మాటేడు గ్రామ హెచ్పి బంకు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న 2 లారీలు ఢీకొన్న సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా ఖమ్మం నుండి కరీంనగర్ కు వెళ్లే 7983 నెంబర్ గల లారీ ని ఎదురుగా వచ్చే మరో లారీ 6588 నంబర్ గల లారీ ఢీకొట్టగా ఖమ్మం నుండి కరీంనగర్ వెళ్లే లారీ డ్రైవర్ మహారాష్ట్ర నివాసి సోహన్ సింగ్ రెండు కాళ్లకు గాయాలైనవని మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ ఫిర్యాదు మేరకు 6588 లారీని నడిపే మధ్యప్రదేశ్ నివాసి కమలేంద్ర యాదవ్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని తొర్రూర్ పట్టణ ఎస్ఐ జి ఉపేందర్ తెలిపారు.

## ప్రమాదాలకు నిలయంగా యాదగిరిపల్లి క్రాస్ రోడ్ కూడలి

### -తడకమళ్ళ క్రాస్ రోడ్ నుండి యాదగిరిపల్లి వరకు 100 ఫీట్ల రోడ్డు మంజూరు

### - సంవత్సరాలు గడుస్తున్న మొదలుకాని పనులు

### -తడకమళ్ళ క్రాస్ రోడ్ నుండి ఫౌంటెన్ ను తొలగించాలి

**మిర్యాలగూడ, జూలై 21 (క్విక్ టుడే న్యూస్)**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ తడకమళ్ళ క్రాస్ రోడలో గల ఫౌంటెన్ నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఫౌంటెన్ ను కుదించాలి, తడకమళ్ళ క్రాస్ రోడ్ నుండి యాదగిరిపల్లి వరకు 100 ఫీట్ల రోడ్డుకు నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్న, ఈ రోజు వరకు కూడా పనులు మొదలు పెట్టలేదు. పట్టణంలోని ఈ రోడ్డులో 10 వార్డును కలుపుకొని, పదికి పైగా గ్రామపంచాయతీలు, ముఖ్యమైన దేవాలయాలకు ఈ రోడ్డే ప్రధాన దారి అని గమనించగలరు. ఎల్లపుడు జన సంచారంతో ఉండే ఈ రోడ్డును తక్షణమే పనులు ప్రారంభించాలని, భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తం రెడ్డి, ఎడ్ల రమేష్, బంటు సైదులు, అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, కనుమంతరెడ్డి, అశోక్ రెడ్డి, సీతారాం రెడ్డి, చిల్లంచర్ల అబి లక్ష్మణ్ సింగ్, బంటు యాదగిరి, బిజెపి మిర్యాలగూడ వన్ టౌన్ అధ్యక్షులు బంటుగిరి, ప్రధాన కార్యదర్శులు కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బొట్టు సోములు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నక్క రవి, నక్క శీను, జానా బాయ్, మొదల అశోక్, ఇటుకల చరణ్ తేజ, బంటు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

### నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పెద్దవంగర జూలై 21(క్విక్ టుడే న్యూస్)**

మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి భూమి పూజ శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కోటి 43 లక్షల వ్యయంతో ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొంటూదప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యమని తెలుపుతూ పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఎద్దేవా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతి కాలంలోనే పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇచ్చే ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం కోసం స్థలాన్ని ఉచితంగా అందించిన దాతలైన జాటోతు నెహ్రు నాయక్ బృందాన్ని అభినందిస్తూ శాలులతో సత్కరించారు.

అర్హుల%శీ%దరికీ రేషన్ కార్డులు అందిస్తాంప్రజా ప్రభుత్వం లోనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నూతన రేషన్ కార్డులను సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసారు..గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశారు అని గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క నూతన రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు.కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించిందన్నారు.ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు.పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు,బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

